TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 42 సోమవారం, మార్చి 09, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# అమ్మాయిలకు ఈవీ స్కూటీలను ఇవ్వాలనుకుంటున్నాం

- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు
- మహిళా జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం




**హైదరాబాద్ :** హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తామని చెప్పారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులకు సన్మానం చేశారు. మహిళలు యజమానులుగా ఉన్నారు : మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోని ఏ పదవైనా మహిళలకు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, ఉక్కు మహిళ సంకల్పంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఎక్కడ అవకాశం ఉన్నా, ఉన్నత పదవుల్లో మహిళలను నియమిస్తున్నామని, హైదరాబాద్ కలెక్టర్‌గా మహిళ బాధ్యత వహిస్తున్నారని, ఎస్ఐబీ అధిపతిగా మహిళను పెట్టామని, వెయ్యి బస్సులకు మహిళలు యజమా నులుగా ఉన్నారని గుర్తు చేశారు. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే వారిగా స్వయం సహాయక బృందాలను తయారు చేశామని, తెలంగాణ మహిళలు తయారు చేస్తున్న వస్తువులను అమెజాన్‌లో పెట్టి ప్రపంచానికి అందిస్తున్నామని వివరిం చారు. కష్టపడే వారికి గుర్తింపు ఉండదు : మహిళ ఆర్థిక శక్తి పెరిగినప్పుడే ఆ దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్న సీఎం, దేశంలో మహిళ శ్రమకు గుర్తింపు లేదని అన్నారు. దేశంలో కుల, జెండర్ వివక్ష ఉందని, అమెరికాలో కూడా వివక్ష ఉందని కానీ అక్కడ కష్టానికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఇక్కడ మాత్రం కష్టపడే వారికి గుర్తింపు ఉండదని, మహిళల ఆర్థిక శక్తిని పెంచాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పెంచే ప్రణాళికలను తయారు చేశామని పేర్కొన్నారు. ఈవీ వాహనాలు కొనుక్కుంటే జీరో ట్యాక్స్ : ఈ క్రమంలోనే హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ నగరంగా మార్చాలని రేవంత్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని కొనియాడారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తామని, హైదరాబాద్‌లోని డీజిల్ బస్సులను 2026 డిసెంబర్‌లోపు జిల్లాలకు తరలిస్తామని, హైదరాబాద్‌లో 100 శాతం ఈవీ బస్సులను తెస్తున్నామని అన్నారు. డిసెంబర్ 9లోపు డీజిల్ బస్సులు హైదరాబాద్‌లో ఉండవని, హైదరాబాద్‌లో ఏసీ ఈవీ బస్సులు తెస్తామని తెలిపారు. ఈవీ వాహనాలు కొనుక్కుంటే జీరో ట్యాక్స్ అని, కళాశాలకు వెళ్లే అమ్మాయిలకు ఈవీ స్కూటీలను ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు. మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా? : హైదరాబాద్‌లో కాలుష్యం, దోమలు ఎక్కువగా ఉన్నాయంటున్నారని, మూసీని ప్రక్షాళన చేస్తామంటే అడ్డుపడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా? తొలగింపులు వద్దంటున్నారో స్పష్టత ఇవ్వాలని కోరారు. నష్ట పరిహారం ఇచ్చే బఫర్ జోన్‌లోని ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. 50 మీటర్ల బఫర్ జోన్ అనేది చట్టంలో ఉంది తాను మార్చలేనని, నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఎవరూ మీతో ఉండరని, ఓట్ల కోసమే మీ దగ్గరకు వస్తున్నారని తెలిపారు. గాంధీ విగ్రహానికి రూ. 70 కోట్లే ఖర్చు : గాంధీ విగ్రహం కట్టడానికి రూ. 500 కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గాంధీ విగ్రహానికి రూ. 70 కోట్లే ఖర్చు అవుతుందని సీఎం చెప్పారు. గాంధీ విగ్రహం వద్ద విజ్ఞాన మందిరానికి రూ. 100 కోట్లు ఖర్చు చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో మహిళకు రక్షణ మాత్రమే కాదని, అవకాశాలు కూడా ఇస్తామని తెలిపారు. సోషల్ మీడియాలో అవాస్తవాల ప్రచారంపై ఫిర్యాదులకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర కీలకం



**హైదరాబాద్, మార్చి 8 :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళాలోకానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మహిళలు సామాజిక సంపద సృష్టికర్తలని, దేశాభివృద్ధిలో పురుషుడితో సమానంగా స్త్రీ భాగస్వామ్యం ఇమిడి ఉందని వ్యాఖ్యానించారు. సంతానోత్పత్తి అనే అనివార్యమైన ధర్మాన్ని పాటించాల్సిన బాధ్యత స్త్రీకి ప్రకృతి కేటాయించిందని వివరించారు. మానవ మనుగడను కొనసాగించే ప్రత్యేక కర్తవ్యాన్ని అనేక కష్టాలతో నిర్వర్తిస్తున్న మహిళ త్యాగశీలి అని కొనియాడారు. ఆకాశంలో సగమై, అపారమైన శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్న మహిళా లోకానికి అన్ని రంగాల్లో పురుషుడుతో సమానమైన అవకాశాలను మరింతగా అందించినప్పుడు మాత్రమే, కుటుంబాభివృద్ధి సంపూర్ణ మవుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. తద్వారా సమాజ, దేశ, ప్రపంచాభివృద్ధి ఫరిడవిల్లుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో, అనంతర స్వయం పాలనలో తెలంగాణ మహిళల పాత్ర గొప్పదని వివరించారు. మహిళా సాధికారత దిశగా, వారి సంక్షేమం, ప్రగతికోసం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన పలు కార్యక్రమాలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. మహిళా సాధికారతను మరింతగా పెంచే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు

# ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని అవమానించింది బంగాల్ సర్కార్



**న్యూ ఢిల్లీ :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ ఉల్లంఘనపై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పందించారు. దిల్లీలోని పలు ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందు బంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రపతిని తీవ్రంగా అవ మానించిందని ఆరోపించారు. ఒక్క ముర్మునే మాత్రమే కాకుండా దేశా న్ని, రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని మండిపడ్డారు. గిరిజన సమా జానికి చెందిన ముఖ్యమైన కార్యక్రమాన్ని టీఎంసీ బహిష్కరించిందని అన్నారు. రాష్ట్రపతికి గౌరవం ఇవ్వడంలో బెంగాల్ ప్రభుత్వం విఫల మైం దని మండిపడ్డారు. సంతాల్ గిరిజన సమాజానికి ఆ వేడుక ఎంతో ప్రాధా న్యం కలిగినదని, రాష్ట్రపతి ముర్ము కూడా గిరిజన సమాజం నుంచే వచ్చి న నాయకురాలని గుర్తుచేశారు. గిరిజనుల సంక్షేమం పట్ల ఆమెకు ప్రత్యే క శ్రద్ధ ఉందని తెలిపారు. "దేశం అంతా మహిళా దినోత్సవాన్ని జరు పుకుంటున్న సమయంలో, రాష్ట్రపతికి తగిన గౌరవం ఇవ్వకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇది కేవలం ఒక వ్యక్తికి జరిగిన అవమా నం మాత్రమే కాదు, దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య విలువలకు జరి గిన అవమానం" అని ప్రధాని అన్నారు. ఇక మహిళా సాధికారత దిశగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లక్షపతి దీదీ కార్యక్రమాన్ని ప్రధాని ప్రస్తావి ంచారు. కొన్ని సంవత్సరాల క్రితం మూడు కోట్ల మహిళలను లక్షపతి దీదీలుగా తీర్చిదిద్దుతామని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. అప్పట్లో చాలామంది దీనిని రాజకీయ హామీగా తీసుకున్నారని, అయితే ఇప్పుడు ఆ లక్ష్యాన్ని సాధించామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా మూడు కోట్లకు పైగా మహిళలు లక్షపతి దీదీలుగా ఎదిగారని మోదీ తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడుతున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర అపారమని, సమాజాన్ని ముందుకు నడిపించడంలో వారు కీలక శక్తిగా నిలుస్తున్నారని అన్నారు. మహిళలు దేశానికి కొత్త శక్తిని అందిస్తూ అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దిల్లీ అభివృద్ధిపై కూడా ప్రధాని మాట్లాడారు. ఏడాది క్రితం దిల్లీ ప్రజలు కొత్త ఆశలు, సంకల్పంతో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పటి నిర్ణయం ఫలితంగా రాజధానిలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. దిల్లీలో రూ. 33,500 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. నగర రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసే మెట్రో విస్తరణ పనులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై కూడా ప్రధాని విమర్శలు చేశారు. గత దశాబ్దంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, ప్రాజెక్టులు ఫైళ్లలోనే నిలిని ఆరోపించారు. ఆప్ ప్రభుత్వాన్ని ఆపద ప్రభుత్వంగా , ప్రజల సమస్యల కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు.

# ఏపీలో భానుడి భగభగలు



**అమరావతి:** తెలుగు రాష్ట్రాలలో మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెల మొదటి వారంలోనే భానుడు భగభగ మండిపో తున్నాడు. ఉదయం నుంచే ఎండ తాకిడి మొదలైపోతోంది. మధ్యాహ్నానికి సూర్య ప్రతాపం మరింత పెరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కబోతతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పది గంటలు దాటితే ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం రోజు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాలలో అత్యధికంగా 41.59 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పార్వతీపురం మన్యంలో 41 డిగ్రీలు, తిరుపతిలో 40 డిగ్రీ, కర్నూలులో 39.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మార్చి నెలలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటితే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# రైతు సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉంది



**మెదక్, మార్చి 8 :** రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈరోజు(ఆదివారం)మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్, రైతుల వసతి గృహాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ. 1.50000 కోట్లు కేటాయించారని ప్రస్తావించారు. ఆరోగ్యవంతమైన సమాజం తయారు కావాలంటే సేంద్రీయ వ్యవసాయం కొనసాగించాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయంతోనే ఆరోగ్య దేశం సాకారమవుతుందని తెలిపారు. దేశంలో 60 కోట్ల మంది రైతులు ఉండగా.. రాష్ట్రంలో 60 లక్షల మంది ఉన్నారని ప్రస్తావించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు

# రాష్ట్రపతి పర్యటనలో ప్రోటోకాల్ వివాదం బెంగాల్ లో రాజకీయ రచ్చ



**బెంగాల్ :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ బెంగాల్ పర్యటనపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. డార్జిలింగ్ జిల్లాలో జరిగిన అంతర్జాతీయ సంతల్ సదస్సు ఏర్పాట్లపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ జరుపుకోవాల్సిన కార్యక్రమం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. అంతర్జాతీయ సంతాల్ సదస్సులో పాల్గొనటం కోసం రాష్ట్రపతి ముర్ము శనివారం రోజున పశ్చిమ బెంగాల్ వెళ్లారు. అయితే అంతర్జాతీయ సంతాల్ సదస్సుకు బెంగాల్ ప్రభుత్వం తొలుత అనుమతి ఇవ్వలేదు. దీంతో చివరి నిమిషంలో వేదిక మార్చాల్సి వచ్చింది. దీంతో సదస్సుకు కొద్దిమంది ప్రతినిధులు మాత్రమే హాజరయ్యారు. మరోవైపు రాష్ట్రపతి రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి, మంత్రులు హాజరవ్వాల్సి ఉంటుంది. కానీ ద్రౌపది ముర్మును స్వాగతించేందుకు సీఎం మమతా బెనర్జీసహా మంత్రులు కూడా రాలేదు. దీంతో రాష్ట్రపతి అసహనం వ్యక్తం చేశారు. అలాగే సదస్సు ఏర్పాట్లపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోదీ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇది యుద్ధమా ప్రళయమా ఇరాన్‌లో భయానక దృశ్యాలు



**ఇరాన్ :** ఇరాన్ లో ఇంధన నిల్వ కేంద్రాలే లక్ష్యంగా శనివారం రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. టెహ్రాన్‌తో పాటు సమీపంలోని కరాజ్ ప్రాంతాన్నీ టార్గెట్ చేసింది. ఈ దాడి అనంతర దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది యుద్ధమా? లేక ప్రళయమా? అంటూ నెటిజన్లు వీడియోలను చూసి నోరెళ్లబెడుతున్నారు. ఇజ్రాయెల్ దాడులతో భారీ విధ్వంసం జరిగింది. ఇంధన నిల్వ కేంద్రాల్లో భారీ ఎత్తున అగ్నికీలలు ఎగసిపడ్డాయి. అంత రాత్రివేళ కూడా అగ్నికీలల కాంతిలో దట్టమైన పొగ కనుచూపు మేర అంతా వ్యాపిస్తూ భయానక దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. సమీపంలోని రహదారులపై ప్రయాణించిన అనేక మంది ఈ దృశ్యాలను రికార్డు చేసి నెట్టింట పంచుకున్నారు. అగ్ని జ్వాలలు నగర వీధులను కబళిస్తున్నట్టుగా ఆ దృశ్యాలు కనిపించాయని స్థానికులు వ్యాఖ్యానించారు. ఈ వీడియోలు ప్రస్తుతం నెట్టింట కలకలం రేపుతున్నాయి.

# స్వయం' బ్రాండ్‌తో గ్లోబల్ మార్కెట్‌లోకి డ్వాక్రా ఉత్పత్తులు



**అమరావతి:** రాజధాని అమరావతిలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడు కల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సాధికా రతకు చిహ్నంగా డ్వాక్రా ఉత్పత్తుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'స్వయం' బ్రాండ్ పేరును, లోగోను ఆయన ఆవిష్కరించారు. మహిళలను కేవలం గృహిణులుగా కాకుండా, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ఈ ఏడాది మరో 5 లక్షల మంది మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేస్తామని సీఎం ఈ వేదికపై కీలక ప్రకటన చేశారు. నిజమైన ఫైనాన్స్ మినిస్టర్లు మహిళలే! కుటుంబాన్ని చక్కదిద్దడంలో మహిళల పాత్రను కొనియాడిన సీఎం, మహిళలే నిజమైన ఆర్థిక మంత్రులని ప్రశంసించారు. డ్వాక్రా విప్లవం: డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులు మారాయని, మద్యానికి బానిసలైన భర్తలను కూడా వారు దారిలోకి తెచ్చుకున్నారని గుర్తుచేశారు. వ్యాపార రంగంలో: ప్రస్తుతం రాష్ట్రంలో మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య లక్ష దాటిందని, తన భార్య భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి కూడా సమర్థంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఉదాహరణగా చెప్పారు. డ్వాక్రా బలం: డ్వాక్రా మరియు మెప్మాలో కలిపి ప్రస్తుతం 1.10 కోట్ల మంది సభ్యులు ఉన్నారని, వీరు తయారుచేసే ఉత్పత్తులు దేశవ్యాప్తంగా విస్తరించాలని ఆకాంక్షించారు.

# మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి: టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గా భవాని.

**.....మహిళలు పనిచేసే ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి.**
**... మహిళలపై సోషల్ మీడియాలో వచ్చే అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలి.**




మన మహతి న్యూస్ పాల్వంచ
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాల్వంచ మండల శాఖ ఆధ్వర్యంలో, శ్రీసాయి తేజ ఫంక్షన్ హాల్ లో మండల ఉపాధ్యక్షులు పి సత్య శ్రీ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ చైతన్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గ భవాని పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ నేడు అన్ని రంగాలలో ముందుకెళ్తున్నప్పటికీ ఇంకా మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, సోషల్ మీడియా రూపంలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలలో ప్రధానంగా వారు పనిచేసే ప్రాంతాలలో సరైన సౌకర్యాలు లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళ అక్రమ రవాణా వంటి అనేక దాడులు ఇంకా మహిళలపై జరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయడం కొరకు కఠిన తరమైన చట్టాలను చేయాలని కోరారు. మహిళా చైతన్యం కలిగించేలా ప్రభుత్వాలు రూపొందించాలని కోరారు. ఈ మహిళా చైతన్య సదస్సులో జిల్లా జిల్లా ప్రధానోపాధ్యాయుల రాబోయే రోజు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ పద్మలత పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ మహిళా చైతన్యం పెరగాలని, సమాజంలో మహిళ పాత్ర చాలా గొప్పదని తెలిపారు. . ఈ సదస్సు సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విజేతలకు బహుమతులు హాజరైన అతిథుల చేత అందించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు మురళీమోహన్ , పాల్వంచ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం .శ్రీనివాసరావు, జి హరి, మహిళా కార్యదర్శి యశోద, మహిళా కన్వీనర్ కే సువర్చల, శ్యామల, ఆస్మా, హాభి బున్నిసా, లక్ష్మి, బైరి మాధవి, వి కవిత, మౌలాబీ పద్మజ, ఎం రాజులు, అంబ్రికా జాదవ్, ఉమారాణి, సుధారాణి, లీలా మాధురి, తదితరులు పాల్గొన్నారు

# పిఆర్టీయూ టి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో పిఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ..
నేడు మహిళలు అనేక రంగాలలో ముందంజలో ఉన్నారని ఇంకా మహిళలు అన్ని విధాల అన్ని రంగాలలోఉన్నత స్థానంలో ఉండాలని అప్పుడే సమాజాభివృద్ధి కుటుంబా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి మహిళా ఉద్యోగులను శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.నర్సయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, అసోసియేట్ అధ్యక్షులు రవీందర్, భాస్కర్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు కళావతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి విజయనిర్మల, ప్రసత్ రాష్ట్ర అధ్యక్షులు సుమన్,చుంచుపల్లి మండల అధ్యక్షులు సిద్దయ్య, సుజాతనగర్ అధ్యక్షులు శ్రీరామ్, లక్ష్మీదేవి పల్లి అధ్యక్షులు లక్ పతి, పినపాక మండల అధ్యక్షులు శ్రీకాంత్, ములకలపల్లి మండల అధ్యక్షులు రామస్వామి, ఇల్లందు మండల అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు. వివిధ మండలాలకు చెందిన మహిళా ఉపాధ్యాయినులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సదాశివపేటలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు.





**సంగారెడ్డి,మార్చ్ 08,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని పిట్టలకేరి హుసేని మైదాన్‌లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న మైనారిటీ సోదరుల కోసం ఇఫ్తార్ మరియు తమ్ (డిన్నర్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మాజీ హోం మంత్రి మహ్మద్ అలీ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, సల్మాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం ఏర్పాటు చేసిన తమ్ (డిన్నర్) కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం, సహనం, సేవా భావానికి ప్రతీక అని తెలిపారు. ఈ నెలలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని నాయకులు అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. బి.ఆర్.ఎస్ పాలనలో మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలు పూర్తి చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అనంతరం తమ్ (డిన్నర్) అందించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

# ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ



మన మహతి న్యూస్ కొత్తగూడెం కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలీలైన్‌లో ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ చేశారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఉపయోగపడేలా పరీక్షా ప్యాడ్స్,జామెట్రీ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల హెచ్.ఎం లాలు, ఉపాధ్యాయులు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్,శ్రీను, సిద్ధు,సత్యసాయి,సన్నీ, చరణ్ పాల్గొన్నారు. విద్యార్థులు ఈ సహాయానికి ఆనందం వ్యక్తం చేశారు.

# పాల్వంచ పట్టణం 38వ డివిజన్ అభివృద్ధి నా లక్ష్యం ...బత్తుల మధుచంద్



మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 08-03-2026 మూడవ రోజు పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. డివిజన్ పరిధిలో ఇంటింటికీ చెత్త సేకరణలో ఉన్న లోపాలను గుర్తించి, 100 శాతం చెత్త సేకరణ జరిగేలా మరియు మూలాల వద్దనే చెత్త విభజన జరిగే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారం,పరిశుభ్రమైన డివిజన్ లక్ష్యంగా 38వ డివిజన్ 99 డేస్ యాక్షన్ ప్లాన్ నిరంతరం కొనసాగుతుంది.
ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది,డివిజన్ ప్రజలు,ఆవుల జాన్సన్ రెడ్డి,బుడగం శ్రవణ్,జానకి,సైదాబి,వాసం నాగబాబు,వంక గోవర్ధన్,అవుదుర్తి కృష్ణ, శ్రీనివాసరావు,తాళ్లూరి శ్రీను,వడ్డపల్లి రాయప్ప,గుండ బాబు,లక్ష్మణ రావు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ భవనం నిర్మిస్తాం: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేస్తాం..**
**మన మహతి న్యూస్ పాల్వంచ**
సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో బంజారాలు అభివృద్ధి సాధించాలని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ టౌన్ జిల్లా కలెక్టరేట్ సమీపంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బంజారా సాధువులతో పూజలు నిర్వహించి, నూతన బంజారా కార్పొరేటర్లు, సాధువులు, మీడియా మిత్రులను సన్మానించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ 97 మంది గిరిజనులను సర్పంచులుగా గెలిపించుకున్నామని, కొత్తగూడెం కార్పొరేషన్ తొలి మేయర్‌గా గణేష్ చౌహాన్‌ను నియమించామని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి రాష్ట్రవ్యాప్తంగా జరగడం బంజారా కుల సంఘాల పోరాట ఫలితమని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా మాట్లాడుతూ




సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి ప్రదేశాలు ఎంపిక చేసినట్లు, రూ.25 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. రమేష్ రాథోడ్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి అధికారిక నిర్వహణకు కుల సంఘాల కృషి అని పేర్కొన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో బానోత్ వీరు నాయక్, కాన్షిరాం, భద్రు గుగులోత్, భరత్ నాయక్, ధర్మాసోత్ ఉపేందర్, కుశ నాయక్, రమేష్ నాయక్, లావుడియా ప్రసాద్ నాయక్ వినతిపత్రం అందించారు. కార్యక్రమం నిర్వహణలో నునావత్ రవి, విశ్వ మిత్ర చౌహాన్, బాలు, దినేష్ శ్యామల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లలిత కుమారి, తహసీల్దార్ గన్యా నాయక్, పుల్ల రావు, దారా ప్రసాద్, సింధు తపస్వి, కేత వత్ స్వప్న, డాక్టర్ బీయస్ రావు, జేఏసీ వైస్ చైర్మన్ వీరు నాయక్,అడ్వకేట్ రమేష్ నాయక్,లావుడియా ప్రసాద్ నాయక్,లాల్ సింగ్ నాయక్, లక్ష్మణ్ నాయక్,బానోత్ రాములు నాయక్,బాబూ లాల్ నాయక్,చందర్ నాయక్,గుగులోత్ భద్రు, అనిల్ నాయక్,దేవీలాల్, దుర్గాప్రసాద్,శంకర్ సాదు, గణేష్ మహారాజ్,బానోత్ భోజ్య నాయక్,సురేష్ నాయక్,మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకున్న, నారాయణపేట జిల్లా తగ్ఆఫ్ వార్ అసోసియేషన్



మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.
అధ్యక్షుడు బి.గోపాలం, ప్రధాన కార్యదర్శి బి. దీప ఆధ్వర్యంలో ఈ నెల 8న సాయి జ్యోతి ఉన్నత పాఠశాల మక్తల్యందు మహిళలకు, బాలికలకు ఓపెన్ టు ఆల్ తగ్ ఆఫ్ వార్ పోటీలను క్రీడా కారిణులను బి.గోపాలం , జిల్లా కార్యదర్శి బి. దీప పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. బి.గోపాలం మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను ప్రోత్సహించి, గౌరవించాలని ఈ క్రీడలను నిర్వహిస్తున్నామని, ఈ తాడు లాగు పోటీలలో జిల్లా నలుమూలల నుండి 16 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో పీడీలు బీ.రూప, మీనా కుమారి, బి. శిల్ప, బి .పుష్ప, అనిత, అలివేలమ్మ, స్వప్న, అవంతి, చంద్రకళ, అనూష ,బి భాస్కర్, సిద్ధి లింగయ్య రాఘవేంద్రరావు, సురేందర్, అంజయ్య చారి, రాము, జానకి రాములు, శ్రీనివాసులు, చరణ్, 150 మంది మహిళలు బాలికలు పాల్గొన్నారు. పదిమంది మహిళలను బిగోపాలం ఘనంగా సన్మానించి అభినందించారు. బి.గోపాలం 70వ జన్మదిన నాన్ని పురస్కరించుకొని ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు.

# పెండింగ్ సమస్యలపై 10న కమిషనర్ కార్యాలయం ముట్టడి : టిపిటిఎఫ్



మన మహతి న్యూస్ -- భద్రాచలం
గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పండిట్, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల ఉన్నతీకరణ, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల రెగ్యులరైజేషన్‌తో పాటు పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 10న హైదరాబాద్‌లో గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు తెలిపారు. భద్రాచలం టిపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పలు దశల్లో నిరసనలు తెలిపినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. సమస్యలు పోరాటాల ద్వారానే పరిష్కారం అవుతాయని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపుని చ్చారు. రాష్ట్ర మాజీ కార్యదర్శి మునిగడప రామాచారి మాట్లాడుతూ పోస్టుల ఉన్నతీకరణ,రెగ్యులరైజేషన్, టైమ్ స్కేలు అమలు, బదిలీలు...పదోన్నతులు, ఖాళీల భర్తీ తదితర డిమాండ్లతో నిరసన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణయ్య, వి.ముత్తయ్య,శివప్రసాద్, ప్రకాష్ రావు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలి

**- సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా. కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రంలో ఆదివారం రోజు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని బస్టాండ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు భరత్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తూ గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్ ధరలను రూ. 60 లు, కమర్షియల్ సిలిండర్ ధరలను రూ. 115 లు పెంచడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజలపై వేస్తున్న భారానికి ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానందుతుంటే ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచడం పేద మధ్యతరగతి కుటుంబాలకు అదనపు భారం అవుతున్నది దేశ సంపదను అంబానీ ఆదాని వంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తూ పేద ప్రజలపై అదనపు భారాలు విధించే కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి తక్షణమే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించేందుకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బ్యాగరి నర్సింలు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నర్సింలు వర్కూర్ ఆంజనేయులు ఎరుకల నరసింహ ముష్టి విజయ్ కుమార్ హనుమంతు వడ్డే రాజు చాకలి రఘు తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ లో భాగంగా పైప్ లైన్ పనులు ప్రారంభం..

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ మున్సిపాలిటీ. 16వ వార్డులో అమృత స్కీం లో భాగంగా పైప్లైన్ పనులను స్థానిక వాడు కౌన్సిలర్ అల్కోరి పావని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటికే మిషన్ భగీరథ పైప్లైన్ పనులు పెద్ద ఎత్తున 16 వార్డులో ప్రారంభమయ్యాయని, తాజాగా అమృత్ స్కీం లో భాగంగా పైప్లైన్ పనులను వాటర్ ట్యాంక్ ల నుంచి నేరుగా కలిపే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి వాకిటి శ్రీహరి నేరుగా సంఘంమండ రిజర్వాయర్ నుంచి మక్తల్ పట్టణానికి తాగునీటిని తీసుకువచ్చి ఇక్కడ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా ముందస్తుగా నేరుగా ట్యాంకుల నుంచి పైపుల అనుసంధానం పూర్తి చేసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, వల్లంపల్లి గురురాజ్, ప్రవీణ్ కుమార్, ఆనంపల్లి రమేష్, వినయ్ కుమార్, వాలుద్దీన్, బాసి త్, గఫర్, కిరణ్, అక్కల రాకేష్ కుమార్,



మందిపాల్ సతీష్, రాము, కడేచూర్ రాజేష్ కుమార్, అజీజ్, రాజశేఖర్, అరవింద్, కురుమూర్తిస్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపాలిటీలో పన్నుల చెల్లింపుపై అవగాహన కార్యక్రమం.



**సంగారెడ్డి, మార్చ్ 08,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి పట్టణంలోని 28వ వార్డులో ఇంటి పన్నుల చెల్లింపుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మరియు మాజీ కౌన్సిలర్ ముందుండి తమ ఇంటి పన్నులు చెల్లించి ప్రజలకు ఆదర్శంగా



నిలిచారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, 2025--26 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగియనున్నందున సంగారెడ్డి పట్టణంలోని గృహ మరియు వాణిజ్య యజమానులు తమకు సంబంధించిన ఇంటి పన్నులు, నీటి బిల్లులు (నల్ల బిల్లులు) మరియు ట్రేడ్ లైసెన్స్ ఫీజులను సకాలంలో చెల్లించాలని కోరారు. పన్నులు చెల్లించకపోతే పెనాల్టీ విధించబడుతూ అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని తెలిపారు.కాబట్టి పట్టణ ప్రజలు మార్చి 31లోపు తమ వార్డ్ బిల్



కలెక్టర్‌కు లేదా మున్సిపల్ కార్యాలయంలోని కౌంటర్ వద్ద పన్నులు చెల్లించి తగిన రశీదులు పొందాలని కమిషనర్ సూచించారు. అలాగే పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం బాలికలు విద్యావంతులుగా ఎదగాలి.

**- సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్..**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్.నియోజకవర్గం. జక్లేర్ గ్రామం.బాలికలు విద్యావంతులుగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాలిక సాధికారత మరియు కౌమార భద్రతా అనే అంశంపై విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ బాలికల్లో ఆత్మస్థైర్యం,చట్టపరమైన హక్కులు,రక్షణ చట్టాలపై అవగాహన,పాఠశాలలో ఫ్రెండ్లీ టీచర్స్ ద్వారా సమస్యలను చర్చించడం,సామాజిక నాయకత్వం,ఆరోగ్యం వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు అమృత,నందిని, అప్సియా,పల్లవి,భార్గవి భానుప్రియ,హార్థిక,అంకిత, రామేశ్వరి,రక్షిత,వైష్ణవి,దీక్షా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆధ్వర్యంలో ఘనముగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 9**
తిరువూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మట్టా ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ప్రపంచ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మరియు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలేసి ఇవాళ అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్న మహిళా నేతలు. ఈ సందర్భంగా ఎన్డీయే హయాంలో మహిళలకు దక్కిన ప్రాధాన్యతను గుర్తు చేసుకున్న మహిళ ప్రజా ప్రతినిధులు.
పలువురు మహిళలకు శాలువ పూల బొకే లతో ఘనంగా సత్కరించిన మహిళా నేతలు.మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించింది అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.మహిళల కోసం డ్వాక్రా గ్రూపు ఏర్పాటు



చేసింది చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ప్రతి మహిళను లక్షాధికారి చేయడం కోసం పీ.4 విధానాన్ని అమలు చేస్తుంది.ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) విజయవాడ పార్లమెంటు పరిధిలో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ ఐ ఆర్ డి ఏ - సౌజన్యంతో మహిళల పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి ఎంతగానో కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎయంసీ చైర్ పర్సన్ రేగళ్ళ లక్ష్మి అనిత,వీరారెడ్డి,చెడుగొండి సరస్వతి,జీడిమళ్ళ సత్యవతి, పులిపాటి లక్ష్మి,నాదెళ్ళ నాగమణి,కొలికపోగు రామకోటమ్మ,మరకాల కృష్ణ కుమారి, మట్టా ఉషారాణి,సుంకర పద్మలత,బొల్లిపోగు కళ్యాణి,కోట పుల్లమ్మ,సీహెచ్ రామలక్ష్మి,బలమూరి నాగపద్మ,అనుమోలు పద్మ,గత్తం కస్తూరి భాయ్,మూడు భవానీ,పల్లేపోగు మల్లికా,సీహెచ్ రామలక్ష్మి,బొల్లగాని త్రివేణి,దొంతు హైమవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుదయాల్‌తో పాత అనుబంధాలతో సింగరేణి సి.యం.డి





**మన మహతి న్యూస్ కొత్తగూడెం** ఇటీవల సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండీగా నియమితులైన డా.బుద్ధ ప్రకాష్ జ్యోతి కొత్తగూడెం పర్యటనలో భాగంగా పాత అనుబంధాలను గుర్తుచేసుకున్నారు.2007లో భద్రాచలం ఐటిడిఏ పీఓ పనిచేసిన సమయంలో గిరిజన విద్యా కళాశాల ప్రిన్సిపాల్‌గా సేవలందించిన డా. ప్రభుదయాల్ నివాసాన్ని సందర్శించారు.దయాల్ బాగోగులు తెలుసుకుని,ఇటీవల వివాహం జరిగిన ఆయన కుమారుని వధూవరులను ఆశీర్వదించారు. తన హయాంలో కళాశాలకు జాతీయ ఉపాధ్యాయ మండలి గుర్తింపు,బీఈడీ 200 సీట్లు,నూతన భవనాలు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం,అలాగే ఇగ్నో స్టడీ సెంటర్ ఏర్పాటైన విషయాలను గుర్తుచేశారు.కళాశాల అభివృద్ధికి దయాల్ చేసిన సేవలను అభినందించిన సియండి, అంకితభావంతో పనిచేస్తే గొప్ప ఫలితాలు సాధ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దయాల్ కుటుంబ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.

# మానవ హక్కుల ఆర్గనైజషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ మచిలీపట్నం న్యూస్,మార్చి. 9**
మానవ హక్కుల ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనముగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలలో సేవలు అందిస్తున్న పలువురుసచివాలయం లో అనేక సేవలు అందిస్తున్న పలువురు మహిళలను వారు సత్కరించారు.కార్యక్రమ నిర్వాహకురాలు డా"అమ్మిరెడ్డి రజని మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ వివిధ రంగాల్లో ప్రజలకు సేవ అందిస్తున్న మహిళలు సమాజంలో ధైర్యంగా ఉండాలని,చిన్న చిన్న కుటుంబ సమస్యలకు విడాకులే పరిష్కారం కాదని పిల్లల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని సమస్య లను సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలిపారు.ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వినీష మాట్లాడుతూ మహిళలు ఒక వయస్సు వచ్చిన తరువాత ఆరోగ్యం పై దృష్టి పెట్టి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.
నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ భానుమూర్తి మాట్లాడతు ఇటు వృత్తి లో మరియు కుటుంబ సభ్యుల కోసం నిత్యం కృషి చేసే మహిళలు తమ ఆరోగ్య విషయం లో తగిన జాగ్రత్త లు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మానవ హక్కుల ఆర్గనైజషన్ అఫ్ ఇండియా ప్రతినిధులు ఘంటా సురేష్,రమేష్ గుజ్జు ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు



# తిరువూరులో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి.9**

తిరువూరు మధిరరోడ్ లో గల ఆర్ సీఎం చర్చి ఆవరణమునందు కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కేశినేని వెంకట్ ఈ వైద్య శిబిరంలో వివిధ సమస్యలతో వచ్చిన రోగులకు మరుగైన వైద్యం అందించి ఉచిత మందులు కూడాపంపిణీ చేసిన వైద్యులు. ఈ సందర్భంగా కేశినేని ఫౌండేషన్ అధినేత వెంకట్ మాట్లాడుతూనిరుద్యోగ యువతకు జాబు మేళ,మహిళలకు కుట్టు మిషన్లు,ఉచిత మేఘ వైద్య శిబిరము,ఎన్ ఐ ఆర్ డి ద్వారా మహిళాలకు నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేలా అవకాశాలు కనిపిస్తున్నామని వెంకట్ తెలిపారు. అనంతరం స్థానిక జడ్పీ హైస్కూల్లో జరిగిన మహిళా దినోత్సవంలో కేసినేని వెంకట్ పాల్గొని విద్యార్థుల పరీక్షలకు సంబంధించిన జామెంట్రీ బాక్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.





# ఒంటరి మహిళ రైతుకు 20.వేలు విలువచేసే కుట్టు మిషన్లు ఇప్పించిన సుభిక్ష అగ్రీ ఫౌండేషన్ వారు






**మన మహతి. న్యూస్ ప్రతినిధి..నారాయణపేట జిల్లా**

మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన బంటు ఒమేశ్వరి మహిళా రైతు భర్త బంటు కాశప్ప మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోయాడు ఇద్దరు మగ పిల్లలు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న ఓమేశ్వరి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని 20,000 విలువ చేసే కుట్టు మిషన్లు సుభిక్ష అగ్రి పౌండేషన్ వారు ఇప్పించారు అందుకుగాను మహిళా రైతు ఓమేశ్వరి మాట్లాడుతూ సుభిక్ష అగ్రి పౌండేషన్ వారు ఈ కుట్టు మిషన్ ఇప్పిచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది దీని ద్వారా నేను రోజు ఉపాధి పొందుతూ నా పిల్లల్ని ఇంకా బాగా చదివించుకుంటాను అని తెలిపారు జిల్లా కోఆర్డినేటర్ ఫార్మర్ శ్యామ్ మాట్లాడుతూ ఇప్పటిదాకా నారాయణపేట సిద్దిపేట జనగాం జిల్లాలో కలిపి 250 కిపైగా మహిళా కుటుంబాలకు సుభిక్ష అగ్రి ఫౌండేషన్ వారు సహాయం చేస్తూ వారి కుటుంబానికి అండగా నిలబడ్డారంటూ తెలిపారు ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ సర్పంచు ఉపసర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# తిరువూరు జిల్లా పరిషత్ బాలికొన్నంత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 9**

ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నంత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరువూరు మున్సిపల్ చైర్పర్సన్ కొలికపోగు నిర్మల జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలను మహిళలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న పలు కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు సీడీపీఓ కృష్ణకుమారి,మహిళా సబ్ ఇన్స్పెక్టర్ గౌరిశ్వరి,మహిళా అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ గంపలగూడెం ఎంపీడీఓ సరస్వతి, ఏఓ పద్మ తదితరులు పాల్గొని మహిళల హక్కులు,సాధికారత, సమాజంలో వారి పాత్ర గురించి ప్రసంగించారు. మహిళలు విద్య,ఉద్యోగం,సేవా రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు మహిళా నాయకురాళ్లు,మహిళా ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు,కార్యకర్తలు మరియు ఇతర మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొడంగల్ నియోజకవర్గం నుండి జనసేనపార్టీలోకి చేరికలు




**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ను పార్టీ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన కొడంగల్ యువకులు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జనసేనపార్టీ కార్యాలయం లో కొడంగల్ నియోజకవర్గ యువకులు జనసేనపార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ తెలంగాణ లో కూడా ఆదరణ పెరుగుతున్న తరుణం లో తమ వంతుగా కొడంగల్ నియోజకవర్గం లో కూడా పార్టీ బలోపేతం చేయాలనే తపనతో పలు పార్టీ ల వ్యవహారం నచ్చక సిద్ధాంత పరంగా విసుగు చెంది మాకు జనసేన పార్టీ లో భవిష్యత్ ఉందని నమ్మి తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యుల డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో అరుణ్ కుమార్ గౌడ్ అశోక్ కుమార్ మోనేష్ చారి తదితరులుకు పార్టీ కండువా కప్పి జనసేనపార్టీ లో కి ఆహ్వానించడం జరిగింది అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం నుండి తెలంగాణ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరుతామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో ఉమేష్ మరియు నరసింహ పాల్గొనడం జరిగింది

# సంగారెడ్డిలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్‌కు ఆత్మీయ సన్మానం.





**సంగారెడ్డి, మార్చ్ 08,మన మహతి న్యూస్ :**

సంగారెడ్డి పట్టణంలోని చెరువు కట్టపై గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం ఝాన్సీ, మిర్దొడ్డి మనీషా పాల్గొని చైర్మన్‌ను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల జగ్గారెడ్డి మరియు మెట్టు సాయి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈసారి పురపాలక సంఘంలో చదువుకున్న యువత ఎక్కువగా ఉండటం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కూన సంతోష్‌ను మున్సిపల్ చైర్మన్‌గా నియమించారని తెలిపారు. మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ గంగపుత్ర సంఘానికి చెందిన వ్యక్తి మున్సిపల్ చైర్మన్ కావడం తమకు గర్వకారణమని అన్నారు. ఈ అవకాశం కల్పించిన జగ్గారెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను నెరవేర్చేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో పని చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి కల్పించిన జగ్గారెడ్డి గారు, నిర్మలా జగ్గారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీహరి, యువత రాష్ట్ర అధ్యక్షుడు అశోక్, సంగారెడ్డి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు సత్తయ్య, కార్యదర్శి కిషన్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు నాగేష్, కార్యదర్శి చిదంబర సాయి పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బాబు క్యాంప్ హై స్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ.. మహిళా సాధికారతతోనే దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ రావు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో విజయనిర్మల, భాస్కర్, రవీందర్, కళావతి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవం

**మన మహతి న్యూస్ ఖమ్మం**

స్థానిక ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలింపియాడ్ పరీక్ష లు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు, మోడళ్లను ప్రదర్శించి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. శాస్త్ర విజ్ఞానం నిత్య జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు వివరించారు. సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాథుర్, ప్రిన్సిపాల్ నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ యాచమనేని శశాంక్‌తో, కో-ఆర్డినేటర్ కృష్ణారావు మరియు డీన్ గంగరాజు అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.



# పాల్వంచ పట్టణం 38వ డివిజన్ ను అభివృద్ధిలో ముందు ఉంచుతా.

**... డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్**




**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ ఆధ్వర్యంలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 07-03-2026 రెండవ రోజు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. డివిజన్ పరిధిలో ప్రత్యేక క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించి రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు,వ్యర్థాలు తొలగించి పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారం,పరిశుభ్రమైన డివిజన్ లక్ష్యంగా 38 డివిజన్ 99 డేస్ యాక్షన్ ప్లాన్ నిరంతరం కొనసాగుతుంది అని 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ తెలియజేశారు.

మన మహతి న్యూస్

సోమవారం,
మార్చి 09, 2026

manamahatinews.com

# శాలువాలను గ్లోబల్ ఫ్యాషన్‌గా మార్చిన మృదుల దేశవిదేశాల్లో ఫుల్ డిమాండ్- 1000 మందికి ఉపాధి



**దిల్లీ :** వ్యాపారమైనా, ఉద్యోగమైనా పరిస్థితులు, ట్రెండ్‌కు తగ్గట్లు మారాల్సిందే. అప్పుడే ఆయా రంగాల్లో రాణించగలం. అచ్చం అదే విషయాన్ని రుజువు చేశారు పంజాబ్‌లోని లూధియానాకు చెందిన మృదుల జైన్. శాలువాలు, స్కార్ఫ్‌లు, ఫ్యాషన్ దుస్తుల వ్యాపారంలో రాణిస్తున్నారు. అలాగే ఈ బిజినెస్ ద్వారా మరో 1000 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మృదుల జైన్ కంపెనీలో తయారైన దుస్తులకు దేశవిదేశాల్లో ఫుల్ డిమాండ్ ఉంది. 40 ఏళ్ల క్రితం వ్యాపారం ప్రారంభంలూధియానాలో మృదుల జైన్ జన్మించారు. గ్రాడ్యుయేషన్ పూర్తిన చేసిన తర్వాత ఆమెకు వివాహమైంది. అయితే జీవితంలో ఏదైనా సాధించాలని కోరిక మృదులలో తగ్గలేదు. పెళ్లి తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత వ్యాపార రంగంలోకి దిగేందుకు ఉన్న అవకాశాలను అన్వేషించారు. తన భర్త సహాయంతో 1986లో 'షింగోరా' బ్రాండ్ పేరిట దుస్తుల కంపెనీని ప్రారంభించారు. అయితే అప్పట్లో శాలువాలను ఫ్యాషన్ దుస్తులకు భావించేవారు కాదు. శీతాకాలంలో వాటిని ఎక్కువగా వాడేవారు. కానీ ఈ వ్యాపారంలో ట్రెండ్, పరిస్థితులకు తగ్గట్టు మారి మృదుల జైన్ అదరగొడుతున్నారు. తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ గురించి మృదుల జైన్ ఈటీవీ భారత్‌కు వివరించారు. "నేను షింగోరాను 1986లో ప్రారంభించాను. అప్పట్లో శాలువాలను శీతాకాలంలోనే వాడేవారు. ఆ సమయంలోనే ఎనిమిది చేనేత యంత్రాలతో వ్యాపారం ప్రారంభించాం. శాలువాలు మహిళల అందాన్ని మరింత పెంచాలని నేను భావించాను. నేను వ్యాపార ప్రారంభంలో ఆర్డర్ల కోసం దిల్లీ వెళ్లేదాన్ని. నా మొదటి పెద్ద ఆర్డర్ రూ. 10 లక్షల విలువైనది. అది బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి మాకు పనికొచ్చింది. అలాగే మాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. " అని మృదుల జైన్ పేర్కొన్నారు. కెరీర్ ప్రారంభంలో శాలువాలే ఉత్పత్తివ్యాపారం ప్రారంభించిన తొలినాళ్లలో సంప్రదాయ శాలువాల ఉత్పత్తిపై దృష్టి పెట్టారు మృదుల జైన్. ఆ తర్వాత కాల క్రమంలో దుప్పట్లు, స్కార్ఫ్‌లు, సూట్ సెట్‌లు, కశ్మీరీ శాలువాలను కూడా తయారు చేశారు. శీతాకాలంలో మాత్రమే వాడే శాలువాలను ఫ్యాషన్ ప్రొడక్ట్‌గా మార్చేశారు. వ్యాపార సామ్రాజ్యంలో రాణించినందుకు మహిళా ఉద్యోగ రత్న అవార్డు (1993), ఒమెన్ ఎంట్రప్యూనర్ ఆఫ్ ది ఇయర్ (1994), గ్లోబల్ అచీవర్స్ ఫోరం అందించిన ప్రైడ్ ఆఫ్ లూధియానా అవార్డు (2017) సహా పలు అవార్డులను మృదుల సొంతం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 100 షోరూమ్స్ప్రస్తుతం షింగోరా కంపెనీ నికర విలువ రూ. 100 కోట్లు దాటింది. ఈ బ్రాండ్ దేశవ్యా ప్తంగా 100కి పైగా షోరూమ్‌లను నిర్వహిస్తోంది. ఈ కంపెనీలో తయారయ్యే ఉత్పత్తులలో దాదాపు 90 శాతం ఎగుమతి అవుతాయి. అమెరికా, యూకే, కెనడా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలి యా వంటి దేశాలకు ఎగుమతి అవుతాయి. అలాగే ఈ కంపెనీ వల్ల 1000మంది ఉపాధి పొందు తున్నారు. కంపెనీలో పనిచేసే కార్మికులకు మంచి సౌకర్యాలు కల్పిస్తామని మృదుల జైన్ తెలిపారు. మహిళా ఉద్యోగులు వారు ఇంటి నుంచి కార్యాల యానికి, అలాగే ఆఫీసు నుంచి ఇంటికి సురక్షి తంగా చేరుకునేందుకు రవాణా సౌకర్యం కల్పిం చామని స్పష్టం చేశారు. వ్యాపారం ప్రారంభించిన తొలినాళ్లలో సవాళ్లను ఎదుర్కొన్నామని పేర్కొన్నారు."పాలసీలు, బ్యాంకింగ్ విధానాల వల్ల వ్యాపార ప్రారంభంలో ఇబ్బందులు పడ్డాం. ప్రారంభ రోజుల్లో నేనే ఉత్పత్తులను రూపొందించాను. క్రమంగా నిపుణులను నియమించుకున్నాం. ఇప్పుడు నా కోడలు సైతం వ్యాపారంలో పాలుపంచుకుంటోంది. ప్రతి మహిళకు తన జీవితం గురించి నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఉండాలి. కుటుంబ బాధ్యతల కారణంగా మహిళలు తాము ఏదైనా సాధించాలనే కోరికను అణుచుకుంటారు. అయితే మహిళలకు సమాజం మద్దతు ఇవ్వాలి. ఎందుకంటే ఒక మహిళ అభివృద్ధి చెందితే, ఆమె తన మొత్తం కుటుంబాన్ని ముందుకు అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తుంది" అని మృదుల జైన్ స్పష్టం


# ముక్ ప్రజాగళం న్యూస్ కార్యాలయంలో ఘనముగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 9**

తిరువూరు ముక్ ప్రజా గళం కర్యాలయము నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జై భీమ్ సేవాదళం(భారత్)రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భ్రమరాంబ. ఈ సందర్భంగా సృష్టికి మూలము,ప్రగతికి ప్రాణం అయినా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజం కోసం అహర్నిశల శ్రమించే ప్రతి మహిళ శక్తిని అభినందిస్తూ మీరు ఎంచుకున్న రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అవరోదించాలని కాంక్షిస్తూ నారీ శక్తికి నిరాజనాలు తెలుపుతూ తెలుగింటి ఆడపడుచులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన భ్రమరాంబ. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా పాల్గొన్నారు.

# బహ్రెయిన్‌పై ఇరాన్ దాడి.. 21 మంది అమెరికా సైనికులు మృతి



**టెహ్రాన్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్‌పై విరుచుకుపడుతుంటే, ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ తాజాగా బహ్రెయిన్ రాజధాని మేనామలోని జుఫైర్ జిల్లాలోని అమెరికా నావికాదళానికి చెందిన 5వ ఫ్లీట్ ప్రధానకార్యాలయంపై క్షిపణులు, డ్రోన్‌లతో విరుచుకుపడింది. ఈ దాడిలో 21 మంది అమెరికా సైనికులు మృతి చెందినట్టు 'టెహ్రాన్ టైమ్స్' తెలిపింది. దాడి అనంతరం పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడినట్టు తెలిపింది. ఉపగ్రహ ఛాయాచిత్రాలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో యుఎస్-ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులకు ప్రతిగా ఇరాన్ ఈ ప్రతిదాడులు సాగిస్తోంది. మార్చి 6న హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకపై అమెరికా సబ్‌మెరైన్ దాడి చేయడంతో 87 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: సర్పంచ్ తాటి అనిత



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీ దేవి పల్లి మండలం లక్ష్మీదేవి పంచాయతీలో కార్యాలయంలో మహిళా దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు నేడు అనేక రంగాలలో ముందంజలో ఉన్నారని ఇంకా మహిళలు అన్ని విధాల అన్ని రంగాలలోఉన్నత స్థానంలో ఉండాలని అప్పుడే సమాజాభివృద్ధి కుటుంబా అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ తాటి అనిత అన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి మహిళా ప్రజా ప్రతినిధులను, ఉద్యోగులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సాంబయ్య పంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# తిరువూరు వైసీపీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,మార్చి. 9** తిరువూరు వైసిపి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సంఘ సంస్కార వేత, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ నల్లగట్ల సుధారాణి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పి.సుధారాణి. అనంతరం కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్న మహిళా నేతలు. ఈ సందర్భంగావైయస్ జగన్ పాలనలో మహిళలకు దక్కిన ప్రాధాన్యతను గుర్తు చేసుకున్న మహిళ ప్రజా ప్రతినిధులు.పలువురు వృద్ధ మహిళలకు శాలువలతో ఘనంగా సత్కరించిన మహిళా నేతలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్లు వి.విజయలక్ష్మి,గుమ్మ వెంకటేశ్వరి,మాజీ యాదవ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి,బండారు పద్మావతి,సర్పంచ్ జి.మాధవి,ఎంపిటిసిలు మామిడి కోటేశ్వరి, కె.సౌమ్యా,ఎన్.సీతారావమ్మ, సల్మా పాల్గొన్నారు.

# కూలీలైన్ మసీదు యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కూలీలైన్ మసీదు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉపవాస దీక్షలు ముగించిన అనంతరం ప్రార్థనలు నిర్వహించి, సామూహికంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సోదరభావం, ఐక్యతను ప్రతిబింబిస్తూ ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది.
కార్యక్రమంలో మోమిత్, జిబ్బు, అబ్బు, టాపిక్, మున్నా, షోయబ్, సైద్, యాసీన్ పాషా, సోను, అఖిల్, సమీర్, అలీమ్, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు. యూత్ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్లూ బుక్' నిబంధనలు పాటించలేదు- వివరణ ఇవ్వండి'- బంగాల్ సర్కార్‌కు కేంద్రం లేఖ




**బంగాల్ :** బంగాల్‌లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరిగిన ప్రోటోకాల్ లోపాలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో లోపాలను కేంద్రం సీరియస్‌గా తీసుకుంది. ఏర్పాట్లపై వివాదం నెలకొనడంతో కేంద్ర ప్రభుత్వం బంగాల్ ప్రభుత్వాన్ని వివరణ కోరింది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం 5 గంటలలోగా సమాధానం ఇవ్వాలని కేంద్ర హోం శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది. బంగాల్ ముఖ్య కార్యదర్శికి కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాసిన లేఖలో రాష్ట్రపతి ముర్ము పర్య టన సమయంలో భద్రత, ప్రోటోకాల్, వేదిక ఏర్పాట్లు, మార్గ ఏర్పాట్లలో జరిగిన ఉల్లంఘనలపై పూర్తి వివరణ కోరారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, వారి కుటుంబ సభ్యుల భద్రతకు సంబంధించిన నియమాలు వివరించే గోప్య పత్రం అయిన బ్లూ బుక్ నిబంధనలు పాటించలేదని కేంద్రం అభిప్రాయపడింది. రాష్ట్రపతి అసంతృప్తిసిలిగుడి సమీపంలోని బాగ్‌డోగ్రా విమానాశ్రయం వద్ద శనివారం జరిగిన గిరిజన సమాజ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్నారు. అయితే ఆ కార్యక్రమానికి తక్కువ సంఖ్యలో ప్రజలు హాజరుకావడం, ఏర్పాట్లు సరిగా లేకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్యక్రమం వేదికను ముందుగా నిర్ణయించిన బిధన్నగర్ నుంచి గోషాయిపుర్ ప్రాంతానికి మార్చడం సరైన నిర్ణయం కాదని ప్రశ్నించారు. "కార్యక్రమం బిధన్నగర్‌లో జరిగి ఉంటే మరింత మంది పాల్గొనేవారు. అక్కడ విస్తారమైన స్థలం ఉంది. కానీ ఎందుకు అక్కడ అనుమతి ఇవ్వలేదో నాకు తెలియదు. ఇక్కడికి ప్రజలు రావడం కష్టంగా ఉంది" అని ఆమె వ్యాఖ్యానించారు. అలాగే తన పర్యటన సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాష్ట్ర మంత్రులు ఎవరూ హాజరు కాకపోవడాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. "మమతా బెనర్జీ నా చిన్న చెల్లెల్లాంటివారు. నేను కూడా బంగాల్ కూతురినే. ఆమె ఎందుకు రాలేదో తెలియదు. కానీ అది పెద్ద విషయం కాదు. మీ అందరూ సంతోషంగా ఉండాలి" అని రాష్ట్రపతి అన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘనలపై ప్రశ్నలు కేంద్రానికి అందిన సమాచారం ప్రకారం రాష్ట్రపతి బంగాల్?కు చేరుకున్న సమయంలో ముఖ్యమంత్రి, ముఖ్య కార్యదర్శి, డీజీపీ వంటి ఉన్నతాధికారులు విమానాశ్రయంలో లేరు. ఇది బ్లూ బుక్ ప్రోటోకాల్‌కు విరుద్ధమని కేంద్రం పేర్కొంది. విమానాశ్రయంలో రాష్ట్ర పతిని స్వాగతించడానికి కేవలం సిలిగుడి మేయర్ గౌతమ్ దేవ్ మాత్రమే హాజరయ్యారని అధికారులు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రపతి కోసం ఏర్పాటు చేసిన వాష్‌రూమ్‌లో నీరు లేకపోవడం కూడా ప్రోటోకాల్ లోపంగా పేర్కొంటూ వివరణ కోరారు. రాష్ట్రపతి ప్రయాణించిన మార్గంలో చెత్త కనిపించిందని కూడా కేంద్రం గమనించింది. ఈ ఘటనకు సంబంధించి డార్జిలింగ్ జిల్లా కలెక్టర్, సిలిగురి పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా కలెక్టర్?పై ఏ చర్యలు తీసుకున్నారో వివరించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. రాజకీయ ప్రతిస్పందనలుఈ ఘటన రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ స్పందిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఆయన చేసిన పోస్టులో బంగాల్‌పై మొత్తం వ్యవస్థ ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యానించారు. "రాష్ట్ర ప్రజలు ఒకవైపు, బీజేపీ, ఈసీఐ, ఈడీ, ఐటీ, సీబీఐ, ఎన్ఐఏ, గవర్నర్, కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి, ఇతర సంస్థలు మరో వైపు నిలిచాయి. ఇలాంటి పరిస్థితుల్లో కూడా బంగాల్? మరింత బలంగా నిలబడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. మాయావతి స్పందనఈ ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి కూడా స్పందించారు. రాష్ట్రపతి పదవికి గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. రాజ్యాంగంలోని ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రపతి పదవిని గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "రాష్ట్రపతి పదవికి సంబంధించిన ప్రోటోకాల్‌ను ప్రతి ఒక్కరూ పాటించాలి. ఈ పదవిని రాజకీయంగా ఉపయోగించడం సరికాదు" అని ఆమె సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. రాష్ట్రపతి ముర్ము మహిళ మాత్రమే కాకుండా గిరిజన సమాజానికి చెందిన కావడం కూడా గమనించాల్సిన విషయం అని చెప్పారు.

# మహిళా దినోత్సవం .. రోజు మొక్కతో శుభాకాంక్షలు



**నివాస్ న్యూస్ కొత్తగూడెం** మహిళా దినోత్సవం పురస్కరించుకొని మొక్కతో శుభాకాంక్షలు తెలిపిన ప్రకృతి ప్రేమికుడు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్ విశ్వామిత్ర చౌహన్. కొత్తగూడెం కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్, ప్రముఖ వైద్యురాలు స్వప్న కు మొక్క బహూకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం అవసరమని సందేశం ఇస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఇన్ని రంగాలలో రాణిస్తున్నారని, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

# స్కూల్ హాస్టల్‌లో దారుణం నిద్రిస్తున్న విద్యార్థులపై రాడ్డు, కత్తితో దాడి.



**కర్ణాటక :** కర్ణాటక లో దారుణం చోటుచేసుకుంది. ప్రైవేట్ స్కూలు హాస్టల్‌లో 9వ తరగతి విద్యార్థి ఘాతుకానికి ఒడిగట్టాడు. నిద్రిస్తున్న విద్యార్థులపై రాడ్డు, కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన వార్డెన్‌పై కూడా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురు విద్యార్థులు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. బళ్లారిలోని ఓ ప్రైవేట్ స్కూలు హాస్టల్‌లో నిద్రిస్తున్న విద్యార్థులపై 9వ తరగతి విద్యార్థి రాడ్డు, కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన హాస్టల్ వార్డెన్‌పై కూడా దాడి చేశాడు. దాడి తర్వాత అక్కడినుంచి తప్పించుకుని పారిపోయాడు. ఈ దాడిలో ఓ బాలుడు చనిపోగా.. 7 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని బళ్లారిలోని విమ్స్ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ఒక్కడే ఇంత మందిపై ఎలా దాడి చేశాడు? ఎవరైనా అతడికి సాయం చేశారా? అన్న కోణాల్లో విచారణ చేస్తున్నారు. నిందితుడికి మానసిక రోగాలు ఏవైనా ఉన్నాయా? లేక డ్రగ్స్ మత్తులో తోటి విద్యార్థులపై ఇలా దాడి చేశాడా? అన్న కోణాలలో కూడా విచారణ సాగిస్తున్నారు. దాడికి దారి తీసిన కారణాల కోసం అన్వేషిస్తున్నారు. దాడిలో మృతి చెందిన బాలుడిని కర్నూలుకు చెందిన విద్యార్థిగా గుర్తించారు. బాలుడి తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారి నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తున్నారు. నిందితుడికి కత్తి ఎక్కడినుంచి వచ్చిందని ప్రశ్నిస్తున్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com